
www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 15 ఏప్రిల్ 2023





విద్యార్థులకు మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని అడవిరాజుపాలెం ఎస్సీకాలనీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశకు సంబంధించి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు శుక్రవారం మోడల్ పరీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆయన చిత్రపటానికి, ప్రధానసెంటరులోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరీక్షకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను, ఓఎంఆర్ షీట్లను విడుదల చేశారు. వారితో జెడిపిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పోనుగోటి మౌనిక, సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ మాధురి, విశ్రాంత ఇంజినీర్ ఎల్ సుజాత, మాల్యాద్రి, బాలాజీ ఉన్నారు. అత్తింటివారిపాలెం అంబేద్కర్ కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పరీక్ష జరిగింది. ఉపాధ్యాయిని పి.సుభాషిణి బహుమతులు ప్రకటించారు.



ప్రభుత్వాలపై ప్రచార 'భేరి' మోగింది..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాల ప్రచార భేరి మోగించాయి. అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు నగరంతో పాటు, 38 మండల కేంద్రాల్లో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యం లో ఘనంగా ప్రచార భేరిలు ప్రారంభ మయ్యాయి. కేంద్రం లోని బిజెపి ప్రజావ్యతిరేక విధా నాలు, అదాని, అంబానీ అవినీతి అక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వానికి వంతపాడే విధానాలు, ప్రతిపక్ష టిడిపి, జనసేన అనుసరిస్తున్న తీరును ప్రజలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. నెల్లూరులో విఆర్‌సి సెంటర్ నుంచి భేరి ప్రారంభమైంది. ఈనెల 30 వతేదీ వరకు ఊరు, వాడలా ప్రచారం నిర్వహించి, నెల్లూరు నర్తకి సెంటర్‌లో జరిగే బహిరంగ సభలతో ముగియనున్నాయి.



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

..జిల్లా వ్యాపితంగా ఘనంగా ప్రారంభం ..30వ తేదీ వరకు ఊరు,వాడల్లో ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

సిపిఎం, సిపిఐ కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నగరంలో ప్రచార భేరి కార్యక్ర మాన్ని ఆ పార్టీల జిల్లా కమిటీలు ప్రారంభించాయి. నగరంలోని విఆర్‌సి క్రీడా మైదానం నుంచి సిపిఎం, సిపిఐ శ్రేణులు భారీ ప్రదర్శ నగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నాయకులు అరిగెల నాగేంద్రసాయిలు మాట్లాడుతూ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వ హయాంలో దళితులపై, బలహీన వర్గాలపై దాడులు పెచ్చుపెరిగిపోతు న్నాయని, ఈ దాడులను సిపిఎం, సిపిఐలు ఖండిస్తున్నాయన్నారు. అదే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు ప్రజలకు ఏమైతే హామీలు చేశారో వాటిని విస్మరించిందన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తా మని ఆర్భాటంగా హామీలు చేసినప్పటికీ వాటికి వ్యతిరేకంగా నల్లచట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నించగా దేశ వ్యాప్తంగా ఉన్న అన్నదాతలు ఢిల్లీలో పెద్దఎత్తున పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన సంగతి ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. అంతేకాకుండా కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసే ప్రయత్నాలు ప్రారంభిం చిందన్నారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్పులు చేసింద న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా మోడీ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. ఈ ప్రమాదాన్ని గుర్తించిన ప్రజలు దేశంలో లౌకిక రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే దిశగా అడుగులు వేయాల్సిన పరిస్థితి ఆసన్నమై ఒదన్నారు. దేశ సంపద నంతా అదానీ, అంబానీ వంటి సంపన్న వర్గాలకు అప్పగించే ప్రయత్నం వేగంగా చేస్తుందన్నారు. అందులో భాగంగా ఇప్పటికే దేశంలోని అన్ని విమానాశ్ర యాలను, పోర్టులను కార్పొరేటీకరణ చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఏడాదికి 2 కోట్ల ఉద్యోగావకాశాలు కల్పించి దేశంలో నిరుద్యోగాన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రయివేటీకరణ విధానం వల్ల అనేక మంది దళితులు రిజర్వేషన్లు సైతం కోల్పోతున్నారన్నారు. బి.సి, బలహీన వర్గాల ప్రజలు రిజర్వేషన్లు కోల్పోయే పరిస్థితి ఆసన్నమైందన్నారు. లక్షలాది మంది ఉద్యోగాలు, ఉపాధి కోల్పోయి ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఏతరహాలో పాలన చేస్తుందో దానికి అనుగుణంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని కృష్ణపట్నం పోర్టు, గంగవరం పోర్టును ప్రయివేటీకరణ చేసిందన్నారు. అదే విధంగా విమానాశ్రయాలు, రైల్వే, ఎల్ఐసి, తపాల వంటి సంస్థలను ప్రయివేటీకరణ చేసిందన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహం అంతా ఇంతా కాదని, విభజన చట్టంలో ఇచ్చిన హామీలైన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని నిర్మాణం, రైల్వే జోన్, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతా లకు ప్రత్యేక ప్యాకేజీ వంటి వాటిని బిజెపి ప్రభుత్వం విస్మరిం చిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం అమరావతిని రాష్ట్ర రాజధానిగా అసెంబ్లీ సాక్షిగా అంగీకారం తెలియజేసి నేడు రాష్ట్రానికి మూడు రాజధానులు అని మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని లేకుండా పాలన సాగిస్తున్నారన్నారు. మోడీ విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తు పట్టణ సంస్కరణల పేరుతో ఇంటి పన్ను, కుళాయి పన్ను, చెత్త పన్ను వసూలు చేసేందుకు అత్యుత్సాహం చూపిస్తుం దన్నారు. ఈ విధానాలన్నింటినీ వ్యతిరేకిస్తూ సిపిఎం, సిపిఐలు సంయుక్తంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజు నుంచి ఈ నెల 30వ తేదీ వరకు ప్రచార భేరీ పేరుతో ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. సభ అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ వరకు సిపిఎం, సిపిఐ సంయుక్త ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంపిణీ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలను చైతన్య పరిచారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, నగర నాయకులు జి.నాగేశ్వరరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శివకుమారి, సిపిఎం నాయకులు పి. సూర్య నారా యణ, కాయం శ్రీనివాసులు, కిన్నెర కుమార్, సిపిఐ నాయకులు రామ రాజు, సీనియర్ నాయకులు ఆంజనేయులు, మహిళా సంఘం నాయకు రాలు వినోధిని పాల్గొన్నారు.




అగ్ని ప్రమాదాల పై అప్రమత్తం

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అదాని కష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు తెలిపారు. శుక్రవారం అదాని కష్ణపట్నం పోర్టులో 79వ జాతీయ అగ్నిమాపక భద్రత వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.నేటి నుంచి ఈనెల 20 తేదీ వరకు పోర్ట్ లో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మొదటి రోజు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదాని కష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదా లు జరగకుండా భద్రతగా కలిగి ఉండాలన్నారు మనం ప్రతినిత్యం వాడుకునే వంట గ్యాస్ వినియోగం లో ను ఎంతో అప్రమత్తంగా ఉండాలని అలాగే విద్యుత్ విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. 1944 ఏప్రిల్ 14 ముంబై పోర్ట్ నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 66 అగ్నిమాపక సిబ్బంది మంది మతి చెందారని అప్పటినుంచి వారి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఈ రోజున జాతీయ అగ్నిమాపక భద్రత దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సిఓఓ సంజయ్, కొత్త పిఆర్ హెడ్,జి వేణుగోపాల్, పోర్ట్ ఫైర్ సేఫ్టీ హెడ్ రవీంద్రనాధ్, సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కరన్, రామకష్ణ ,అశోక్ మిశ్రా, గుడివాడ శ్రీ కాంత్, రామానంద్, మనోహర్ బాబు, యాదవ్, వివిధ విభాగాల హెచ్ఓడిలు అదాని కష్ణపట్నం అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపి పెద్దల కీలక భేటి..!

తాజా పరిణామాలపై చర్చ పార్టీ నేతల సీరియస్


మాట్లాడుతున్న ఎంపిలు, మంత్రి కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో ఇటీవల చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై వైసిపి కీలక నేతలు భేటి అయ్యారు. శుక్రవారం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో ఆయన నివాసంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి భేటి అయ్యారు. జిల్లాలో జరుగుతోన్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తున్న నేతలు ఎప్పుడు ఒక చోట చేరి చర్చించిన పరిస్థితులు లేవు. ఇటీవల ముగ్గురు ఎంఎల్‌ఎలు పార్టీ నుంచి వెళ్లిపోవడం, కావలి నేత సుకుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయడం వంటి కీలక పరిణామాలతో ఇబ్బందులు పడుతోన్న పార్టీకి ఇప్పుడు మరో సమస్య వచ్చిపడినట్లు తెలిసింది. పార్టీ పెద్దలతో నెల్లూరు ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్‌యాదవ్ గత కొద్ది రోజులుగా ఎడముఖం పెడముఖంగా ఉన్నారు. తాజాగా ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో జరిగిన అక్రమాలు, రియల్ ఏస్టేట్, నుడా పరిధిలో అక్రమ లేవుట్ పై కలెక్టర్ చక్రధర్‌బాబును కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్, ఎస్‌పి విజిలెన్స్, జాయింట్ కలెక్టర్, నుడా విసి, ఆర్‌డిఒలను విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై ఎంఎల్‌ఎ అనిల్‌కుమార్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపిలోని కొందరు నేతలు, వ్యక్తులు, మీడియాపై బూతులు తిట్టారు. అంతు తేలుస్తానంటూ హెచ్చరించారు. ఎన్నికల సమయానికి అందరి అంతుచూస్తానని చెప్పడంతో వివాదం పెద్దది కావడంతో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో భేటి అయి చర్చించినట్లు తెలిసింది. ఈ పరిణామాలపై ఎలా వ్యవహరించాలి, పార్టీకి జరిగే నష్టం, అనేక అంశాలు చర్చకువచ్చినట్లు సమాచారం. మంత్రి కాకాణి గొవర్ధన్‌రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రబాకర్‌రెడ్డి మాటలు కూడా వినే పరిస్థితుల్లో అనిల్ లేరని తెలుస్తోంది. సమస్య ఇక్కడ పరిష్కారం అయ్యే పరిస్థితులు కనిపించక పోవడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నట్లు సమాచారం. వైసిపిలో నెలకొన్న తాజా పరిస్థితులు మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి తలనొప్పిగా మారినట్లు తెలుస్తోంది. ఇవే అంశాలపై ముగ్గురునేతలు కూర్చొని మాట్లాడినట్లు విశ్వసనీయ సమా చారం. వెళ్లిపోయిన వారితో ఇబ్బందులు పడుతోన్న ఆపార్టీ పెద్దలకు పార్టీలోఉన్ననేతల నుంచి వస్తున్న సమస్యలు సతమతం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలు ఎలా దారితీస్తాయో చూడాలి.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కందుకూరు: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి జయంతోత్సవ పోస్టర్లను శుక్రవారం కందుకూరు వైసీపీ కార్యాలయంలో ఆవిష్కరించడం పెద్ద అపచారమని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. దైవ సన్నిధిలో జరగాల్సిన ఇలాంటి కార్యక్రమాన్ని, వైసీపీ కార్యాలయంలో ఎలా ఆవిష్కరిస్తారన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో అపార అనుభవం ఉందని చెప్పుకునే మహీధర్ రెడ్డికి, ఏ కార్యక్రమం ఎక్కడ నిర్వహించాలన్న విషయం తెలియదా? ఎమ్మెల్యే, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీయడం కాదా? ఎమ్మెల్యే మెప్పు పొందడానికి అధికారులు ఇలాంటి తప్పులు చేయవచ్చా? అధికారులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సరికాదన్నారు. అధికార పార్టీకి కొమ్ముకాసేలా అధికారులు వ్యవహరిస్తే రేపటి రోజున ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. బయట వైసిపి కార్యాలయం అని బోర్డు తగిలించి, లోపల అధికార సమీక్షలు జరపడం, ఎమ్మెల్యే అధికా రులను అక్కడికే పిలిపించుకుని మీటింగులు పెడుతుం డటం, ఇదంతా పెత్తందారీ వ్యవస్థను గుర్తుకు తెస్తోందన్నారు. కందుకూరు ఎమ్మెల్యే అధికారాన్ని ఏ స్థాయిలో దుర్వినియోగం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మరోవైపు మాలకొండ దేవస్థానంలోనూ అధికార పార్టీ వ్యక్తులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. అన్నదాన సత్రంలో సేవ చేయాలనుకునే భక్తులను అక్కడికి రానీయకుండా, కేవలం వైసీపీ నేతలే అంతా తామై వ్యవహరిస్తున్నారు. దేవుడు సన్నిధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గు చేటున్నారు. ప్రజలతోపాటు దేవుడు కూడా మీ అక్రమాలను గమనిస్తున్నాడని గుర్తుంచు కోండన్నారు.

"కోటంరెడ్డి"కి సిఎం రంజాన్ కానుక..!

దర్గాకు రూ.15 కోట్లు విడుదల

ముస్లిం సోదరులు ఆనందం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి +వైసిపి నుంచి ఇటీవల బహిష్కరణకు గురైన నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రంజాన్ కానుక ఇచ్చారు. బారాషాహీద్ దర్గా అభివృద్ధి కోసం రూ.15 కోట్లకు ముఖ్యమంత్రి కార్యాలయం జిఒ విడుదల చేసింది. ఆర్థిక శాఖ అనుమతి లేకపోవడంతో ఈ జిఒను పక్కన పడేశారు. ఎంఎల్‌ఎ అప్పటి నుంచి ముఖ్యమంత్రి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా నిధులు రాలేదు. తమ నియోజవర్గంలో పరిష్కారం కాని సమస్యలపై గళమెత్తిన ఆయన వైసిపి నుంచి బయటకు వెళ్లారు. అప్పటి నుంచి తనదైన శైలీలో ఉద్యమం నిర్వహిస్తున్నారు. పొట్టేపాళెం కలుజు కోసం ఇటీవల జలదీక్ష చేపట్టారు. 20 రోజుల నుంచి దర్గా అభివృద్ధి కోసం పోరాటం చేస్తున్నారు ఇటీవల పోస్టు కార్డు, ఎస్ఎంఎస్, వాట్సాఫ్ పోరాటం చేస్తున్నారు. రంజాన్ మాసం కావడంతో దర్గా వద్దే శిభిరం ఏర్పాటు చేసుకొని ఆందోళన చేస్తున్నారు. వివిధ సమస్యలపై పోరాటం చేస్తున్నారు. తానేమి కొత్త కోరికలు కోరడ లేదని, సిఎం అనుమతి ఇచ్చిన వాటినే అడుగుతున్నానని, వైసిపిని ఇరుకుపెట్టేలా ఆయన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఆయనకు ఏ అధికారి పనులు చేయొద్దని, ఆపార్టీ నేతల నుంచి అధికారులపై ఒత్తిడి కొనసాగుతోంది. ఇటీవల పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి కార్యాలయం, ఆర్థిక శాఖ బారాషాహీద్ దర్గా అభివృద్ధి కోసం రూ.15 కోట్లు విడుదల చేస్తూ జిఒ విడుదల చేసింది. మసీదుకు రూ.7.5 కోట్లు, దర్గాకు రూ. 7.5 కోట్లు కేటాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా అందోళన చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కోటంరెడ్డి ఆందోళనకు తలొగ్గి నిధులు ఇవ్వడంతో వైసిపి నేతలకు మింగుడు పడడం లేదు. ఇదే ఉత్సాహంతో మరిన్ని ఉద్యమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు..


మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ కోటంరెడ్డి

జగన్‌కు కృతజ్ఞతలు చెబుతున్నా:కోటంరెడ్డి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దర్గా అభివృద్ధి కోసం రూ.15 కోట్లు విడుదల చేస్తూ జిఒ ఇవ్వడం ఆనందంగా ఉందని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. మసీద్ నిర్మాణానికి 4 సార్లు టెండర్లు పిలిస్తే ఒక్క కాంట్రాక్టర్ కూడా టెండర్ వేయలేదన్నారు. వారం రోజుల నుంచి మసీదులు, ఈద్గాల నుంచి లక్ష లాది మంది ముస్లిం పెద్దల ద్వారా వాట్స్ యాప్, టెక్స్ట్ మెసేజ్ ద్వారా వినతులు ఇచ్చే ప్రయత్నం చేశారని, గురువారం రాత్రి స్పందించిన ప్రభుత్వం రూ.15 కోట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా ముస్లిం సోదరుల పక్షాన ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నానని, ఇది నా విజయం కాదని, . ముస్లిం సమాజం మొత్తం పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి సాధించారన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-పొదలకూరు,

పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీ మసీదులో శుక్రవారం పేద ముస్లీం మహిళలకు చీరలు,నిత్యావసర సరుకులను స్థానిక ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహకులు షేక్.నౌరాజ్, అహ్మద్ ,ముస్తాక్ మదనీ, అంజాద్, కో ఆప్షన్ మెంబెర్ దస్తగిరి, నౌమాన్ పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కారించుకొని 50 మంది నిరుపేద మహిళలు, తన సొంత ఖర్చుతో చీరలు, నిత్యావసర వస్తువులు అందించారు. గత 10 సంవత్సరాలుగా రంజాన్ మాసంలో పేద వారు కూడా రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు పాల్గొన్నారు


చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శాంతిభద్రతలపై నిరంతర అప్రమత్తత

రేంజ్ ఐజిగా పాల్‌రాజు

గుంటూరులో బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

గుంటూరు రేంజ్ నూతన ఐ.జి గా పాల రాజు శుక్రవారం స్థానిక రేంజ్ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రేంజ్ పరిధిలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్టు తెలిపారు. ఎన్నికల సంవత్సరం వల్ల రాజకీయ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని వీటిని నిశితంగా గమనిస్తూ ఎప్పటికప్పుడు శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఐదుగురు ఎస్పీలు, సిబ్బందిని సమన్వయం చేసుకుని ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా దిశా కేసులకు సంబంధించి ఇన్‌ఛార్జి ఐజిగా బాధ్యతలు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు , మైనర్ బాలికలపై భద్రతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులనుప్రాథమిక దశలోనే నిరోధిస్తామన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు చర్యలు చేపడుతామని, అంతే కాకుండా నేరాలు జరిగాక త్వరితగతిన బాధితులకు న్యాయం జరిగేలా నిందితుల అరెస్టు మొదలు శిక్షలు పడేంత వరకు కషి చేస్తానని తెలిపారు. నిందితుల అరెస్టు కన్నా శిక్షలు పడటం ఎంతో ముఖ్యమని గుంటూరులో రమ్య హత్య కేసులో నిందితునికి ఉరి శిక్ష పడినట్టు మిగతా కేసుల్లో కూడా నిర్ధేశిత కాలవ్యవధిలో శిక్షలు పడేలా కృషి చేస్తామన్నారు. సైబర్‌నేరాల అదుపునకు చర్యలు తీసుకుంటామని అన్నారు. సైబర్ నేరాల్లో మోసపోయే వారంతా విద్యావంతులేనని వీరు నిరంతరం జాగ్రత్తగా ఉండాలన్నారు.మిస్డ్ కాల్ ఇచ్చిన మోసాలు జరుగుతున్నాయని వీటిని ప్రజలంతా గమనించాలని కోరారు. సైబర్ నేరాల్లో చదువుకున్న తెలివిగల నేరస్తులు ఎక్కువగా ఉంటున్నారని అన్నారు. గతంలో నెల్లూరు జిల్లా విజిలెన్సు ఎస్పిగా పనిచేశానని ఈ రేంజ్‌పై అవగాహన ఉందన్నారు. సిబ్బంది సంక్షేమం, అధికారులకు పాలనపరమైన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు. అంతకు ముందు రేంజ్ కార్యాలయంలో పోలీసు సిబ్బంది ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేంజ్ పరిధిలో ఉన్న జిల్లా ఎస్పిలు రవిప్రకాష్‌రెడ్డి(పల్నాడు), మల్లిక (ప్రకాశం), తిరుమలేశ్వరరెడ్డి(నెల్లూరు), వకుల్ జిందాల్(బాపట్ల),ఆరీఫ్ హఫీజ్(గుంటూరు ఐ.జిని మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్చం లతో కలిసి అభినందనలు తెలియజేశారు.



రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని 6వ వార్డు కోటకట్ట వీధిలో వైసిపి పట్టణ అధ్యక్షుడు రఫీ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా అందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని ఉద్దేశంతో రంజాన్ తోఫా పంపిణీ శుక్రవారం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఇంటూరి మాధవరావు, వల్లూరి కోటేశ్వరరావు, రావులకోల్లు బ్రహ్మనందం, పాల్గొన్నారు.


తోఫాఅందజేస్తున్న దృశ్యం

చెప్పులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో పట్టణ వీధుల్లో ఉండే యాచకులకు, నిరాశ్రయులకు చెప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ల మణికంఠ, ఇన్నమూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీని గద్దె దింపుతాం


కందుకూరులో

ప్రజాశక్తి-కందుకూరు

సిపిఎం, సిపిఐ కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ప్రచార భేరి కార్యక్ర మాన్ని ప్రారంభించాయి.సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సభ జరిగింది. ఈ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, కందుకూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రచార సభలు జరుగుతాయని తెలిపారు.కార్యక్రమంలో గుడ్లూరు సిపిఎం మండల కార్యదర్శి జి వెంకటేశ్వర్లు, ఐద్వా నాయకులు మున్వర్ సుల్తానా, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె సల్మా, పట్టణ కమిటీ సభ్యులు టి వెంకట్రావు, ఎం ప్రసాద్, ఎస్ పవన్, సిపిఎం మాజీ కౌన్సిలర్ నాదెండ్ల కోటేశ్వరరావు, శరత్ ,శ్రీను పాల్గొన్నారు.



ముత్తుకూరులో

ముత్తుకూరు

ముత్తుకూరు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని సాగనంపడం దేశాన్ని కాపాడుకుందాం అనే ప్రచార భేరీ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రశ్నించే ప్రతి ఒక్కరిని నిరంకుశంగా అణచివేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం ముత్తుకూరు మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, సిపిఐ మండల కార్యదర్శి తుంగ ఏడుకొండలు, సిపిఎం సీనియర్ నాయకులు నక్క రాధయ్య, దుంపల ఏడుకొండలు, కాకి వెంకట శేషయ్య, నెల్లూరు సుధాకర్ రెడ్డి, షేక్ మస్తాన్, చేవూరు మల్లికార్జున, వెంకయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.


కెవిపిఎస్ నాయకులు

కెవిపిఎస్ ఆధ్వర్యంలో

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విఆర్‌సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహాన్ని కి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు గంప సుధీర్ కుమార్ మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు సుదర్శన్, ప్రియ, వినేష్, ప్రియాంక, షాజీర్ తదితరులు పాల్గొన్నారు.



నెల్లూరు రూరల్ పొట్టేపాళెం

నెల్లూరు రూరల్

మన దేశ ప్రధాని మోడీని గద్దె దింపాలని కోరుతూ శుక్రవారం నుంచి జరుగుతున్న వాపక్షాల ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా, సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టే పాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. తొలుత ప్రచార భేరి యాత్రలను ప్రారంభించిన సిపిఎం సీనియర్ నాయకులు పొట్టేపాళెం చంద్రమౌళి మాట్లాడారు.

కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, ఆలూరు తిరుపాలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, నెల్లూరు రూరల్ మండల కమిటీ నాయకులు పూడిపర్తి జనార్ధన్, ముత్యాల నాగయ్య, ఎడవల్లి రమణయ్య, ఎస్‌కే అబ్దుల్లా, అట్లా.అనిల్, ముత్యాల ఆదయ్య, దినేష్, ఎస్‌కె మస్తాన్ సాహెబ్, పలిగిల రమణయ్య పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ

నెల్లూరు: రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్ఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి కొనియా డారు. నగరంలో విఆర్‌సి సెంటర్లో శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వి. నరేంద్ర మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు కె.చిన్ని, వర్ధన్ బాబి పాల్గొన్నారు.


ఎస్ఎఫ్ఐ నాయకులు


టిపి గూడూరులో

టిపి గూడూరు సిపిఎం ఆధ్వర్యంలో

మండలం పేడూరు గ్రామంలో శుక్రవారం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, కాల్తీరెడ్డి రమణమ్మలు పాల్గొన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు నక్క సూరిబాబు, సిపిఎం శాఖ సభ్యులు రాధయ్య, పడుగుపాడు రైల్వే గుడ్స్ షెడ్డు ముఠా వర్కర్స్ మేరబోయిన వెంకట శేషయ్య, వెల్లిసిరి శివయ్య, నాశన హరీష్, వెంపులూరు ముని కిషోర్, రవి, షేక్ మస్తానయ్య పాల్గొన్నారు.


పొదలకూరులో

పొదలకూరు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు శుక్రవారం అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కె.పెంచల నరసయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు జరిగే ప్రచార భేరిని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు జరిగే ప్రచారభేరిలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాబు, ఏడుకొండలు, రంగయ్య, పాండు, చెంచయ్య, పెంచలయ్య, ఎల్లయ్య, పి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వెంకటాచలం

భారత రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఎస్ఎఫ్ఐ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, జిల్లా సహాయ కార్యదర్శి పగిడిపోగు కిరణ్ కిషోర్ కొనియాడారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు బర్లా రత్నం రాజు, మండల కార్యదర్శి మట్టిగుంట బాబ్జి, భాను, పెంచలయ్య, చంద్ర పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు. తొలుత సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగళ పుల్లయ్య కేక్ కట్ చేశారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సభకు సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు డాక్టర్ సుబ్బరాయుడు, టిడిపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, శాప్ డైరెక్టర్ కావలి నర్సింహులు, జెవివి నాయకులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు హరిబాబు, జనసేన మహబూబ్ మస్తాన్, ప్రజాసంఘాల నాయకులు, మండల ఆరోగ్య విస్తరణ అధికారి మంద చిన్నయ్య, ఉపాధి హామీ ఎపిఒ దయాసాగర్, హెల్త్ సూపర్‌వైజర్ తానికొండ ప్రసాద్, బొర్ర బాబు, మంద కృష్ణ, కిరణ్, విష్ణు, వడ్డెళ్ల శీను, సంధాని, వెంకటేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మోహన్, ప్రసాద్, నాయబ్, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి జాన్సన్, ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల, మహమ్మద్ గౌస్, ఖాసింబీ, రమణమ్మ, సీనియర్ నాయకులు సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు గ్రామంలో శుక్రవారం సర్పంచ్ షేక్ కరీముల్లా షాఖాధర్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బెల్లంకొండ రమేష్, మాజీ సర్పంచ్ పాడేటి సుబ్బయ్య డేవిడ్, పంచాయతీ కార్యదర్శి అనిత, వాలంటీర్లు, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మండల కేంద్రం స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండల కన్వీనర్ దండా డాక్టర్ కృష్ణారెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, ఎంపిపి దర్శకుంట శశిరేఖ, నాయకులు కరేటి దైవదానం, మేడా కృష్ణా రెడ్డి తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని శుక్రవారం ఆత్మకూరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వైసిపి నేతలు మున్సిపల్ చైర్ పర్సన్ వెంకట రమణమ్మ, వైస్ చైర్మన్లు డాక్టర్ శ్రావణ్ కుమార్, షేక్ సర్దార్, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లారు ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, ఇందూరు వెంకటరమణారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి గజమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండ వెంకటేశ్వర్లు, తోడేటి మణి మాట్లాడారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆత్మకూరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, మద్దినేని నారాయణ, పట్టణ మాజీ కౌన్సిలర్ గొర్రెపర్తి నాగభూషణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: తహశీల్దార్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మండల తహశీల్దార్ సుభద్రమ్మ, పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో డిటి.సతీష్, జూనియర్ అసిస్టెంట్ రవితేజ, వీఆర్వోలు, మీరవలి, అమాసయ్య, హజ్రతయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని వామపక్షాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఇందుకూరుపేటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల సిపిఎం కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు షాన్వాజ్, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్.కె షాన్‌బాషా, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు, లీగల్ అడ్వైజర్ శ్యామ్‌రెడ్డి, యువజన నాయకులు చీమకుర్తి శ్రీనివాసులురెడ్డి, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో ఆదర్శ సేవాసంస్థ ప్రాంగణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి ఆదర్శ సేవాసంస్థ అధ్యక్షులు బక్క ఆదెయ్య పూలమాల వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రంలోని అరుంధతీయవాడలో మండల టిడిపి ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఏగూరి రఘు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి సీనియర్ నాయకులు సోమవరపాడు గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ పిడుగు రమణయ్య డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ మేరకు మావెళ్ల మదన్ మోహన్ రావు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచి పెట్టగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శెట్టిపల్లి బాలకోటయ్య, బాబు, ఏగూరి రాజా, పోలయ్య, రమణయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృకాసం, కెవిపిఎస్ ఆధ్వర్యంలో : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కెవిపిఎస్, వ్యకాసం నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి మాల్యాద్రి, కె జాన్, రాధాకృష్ణయ్య, అడపాల సురేష్, మనోజ్, నాని, రాకేష్, వెంకటలింగం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దళితుల ఆణిముత్యం అని అన్నవరం గ్రామ మాజీ సర్పంచ్ దామెర్ల దేవదాసు కొనియాడారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఎస్‌సి కాలనీలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.

ప్రజాశక్తి-కావలి : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న స్వర్గీయ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా శుక్రవారం కావలి పట్టణ ఏరియా ఆసుపత్రి ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కావలి ఏరియా హాస్పిటల్‌కి వెళ్లి రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.

కావలి మండలం కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఎం.ఎస్.పి.ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోయిన రమేష్ ఎం.ఇ.ఎఫ్, ఎంఎస్‌పి నియోజకవర్గం కన్వీనర్ అక్కిలిగుంట యేసురత్నం, బి.కొండలరావు, ఆర్.మధు, పి.ఏసేబు, ఆర్.దయాకర్, జి.అనీలు, పి చిరంజీవి, బి మాధవ, పి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని కావలి పట్టణంలోని ప్రధాన తపాలా కార్యాలయంలో హెడ్ పోస్ట్‌మాస్టర్ ఎ.వి.కృష్ణయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చిత్రపటానికి తపాలా ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి ఆర్.మల్లేశ్వర రావు, డిపిఎమ్ ఎం.జి.కె.సాయి, షేక్ అజీజ్, ఇ.మధుబాబు, ఎస్.సురేష్, ఎన్.మహేష్, పి.వి.చలపతి రెడ్డి, జి.జీవన్, పలువురు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయమని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం కావలి తహశీల్దార్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులు స్థానిక రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎంఎల్‌ఎ ప్రారంభించారు. ఈ శిబిరంలో ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్, తహశీల్దార్ మాధవరెడ్డి, ఆర్‌టిసి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసులు, శివ కుమార్, రమేష్ సింగ్ తదితర రెవెన్యూ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఇదే శిబిరంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ 81వ సారి, కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు 69వ సారి రక్తదానం చేయగా ఎంఎల్‌ఎ, ఇతర అధికార, అనధికార ప్రముఖులు వారిని అభినందించారు. కార్యక్రమంలో 1వ పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, దళిత సామాజిక కార్యకర్త బాలకృష్ణ, రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్ నాయుడు, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కె.హరినారపరెడ్డి, హనుమకుమార్, కూరపాటి కృష్ణారెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, బెజవాడ ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ నక్కా రేవంత్ కుమార్, డాక్టర్ రమ్య రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

ప్రజాశక్తి-నెల్లూరు : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంధ్భంగా డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కల్లు.శీనయ్య మాట్లాడుతూ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. కార్యక్రమంలో డప్పు కళాకారులు ఎం.నారాయణ, కె.సుధాకర్, రాఘవ, కత్తి.రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 జయంతి సందర్భంగా నార్తురాజుపాలెం సెంటర్లో పలువురు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోనె దయాకర్, టిడిపి మాజీ ఎస్‌సిసెల్ అధ్యక్షులు తువ్వర. ప్రవీణ్ కుమార్, సిపిఎం నాయకులు దేవానందం, సిఐటియు తలారి నరసింహ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ ఆశయాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సాకారం చేస్తున్నారని ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి స్పష్టం చేశారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా నార్తురాజుపాలెంలోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఆయన పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు ఎస్.కె.రెహానా బేగం పేర్కొన్నారు. బజారు సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం మండల సిపిఎం నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్ కె అన్వర్ బాషా, మండల కమిటీ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 జయంతి వేడుకలు శుక్రవారం ప్రభుత్వ ప్రయివేటు కార్యాలయాలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ సానా శ్రీనివాసరెడ్డి, ఎంపిడిఒ కార్యాలయంలో ఏవో సిహెచ్ రేణుక, ఎంఇఒ మస్తాన్ వలి, అంగన్‌వాడీ కేంద్రంలో సిబ్బంది లావణ్య, కొత్తపల్లి గ్రామంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్‌రెడ్డి, పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ కార్యదర్శి నరసయ్య, బకిరు జాషువా, ఎంఆర్‌పిఎస్ అని ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి గ్రామంలో అంబేద్కర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి అంబేద్కర్ చిత్రపటానికి భారీగా పూలమాలలు వేసి ఊరేగింపుగా అంబేద్కర్ కాలనీ నుండి కలిగిరమ్మ గుడి వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు కోలాటాలతో కాలనీవాసులు, గ్రామస్తులు అంబేద్కర్ అభిమానులు అత్యుత్సాహంతో నిర్వహించారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా బోగోలు బజార్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బత్తుల రవిచంద్ర, మురళి, కుందుర్తి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. వైసిపి కన్వీనర్ మద్ది బోయిన వీరరఘు ఆధ్వర్యంలో బోగోలు సర్పంచ్ పి.అనిత, కీర్తన మేకల శ్రీను తోటపల్లి సాగర్, ఏ కే సుందర్ రాజ్, నాయబ్ రసూల్, టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, ఎల్ సుధీర్ బాబు, టిడిపి వాణిద్య విభాగం జిల్లా కార్యదర్శి లక్కాకుల మాధవరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వెంగారెడ్డిపాలెం గ్రామంలోని పంచాయతీ ఆఫీస్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. వార్డు సభ్యులు మాచవరం వినోద్, గంధళ్ల చంద్ర, చదమల లక్ష్మీ ప్రసన్న, గంప కుమార్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ లావణ్య, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శివశంకర్ రెడ్డి, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర, హరీష్ బాబు, వెంకట్ రావు, గణేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక యుటిఎఫ్ భవన్లో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో గ్రామ రెవెన్యూ సహాయకులు సమస్యలను పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి గ్రామ రెవెన్యూ సహాయకుల మండల అధ్యక్ష కార్యదర్శులు గడి ఓబులేసు, ఆత్మకూరు నానాజీ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని అనేక దఫాలుగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే వారు లేరన్నారు. విఆర్‌ఎలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్‌ను అమలు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం కృషి చేయాలన్నారు. అంబేద్కర్ జయంతి రోజున సమస్యలపై వినతిపత్రం అందించడం చాలా బాధాకరమని వారు పేర్కొన్నారు. విఆర్‌ఎలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

వలేటివారిపాలెం : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలతో పాటు గ్రామాల్లోనూ అంబేద్కర్ కాలనీలలో శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడేవారిపాలెం సచివాలయంలో సర్పంచ్ దార్ల కోటేశ్వరమ్మ, జెడ్‌పిటిసి ఇంటూరి భారతి, ఎంపిపి పొనుగోటి మౌనిక, నేకునాంపురంలో సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, కార్యదర్శి మాధవి, ఐఆర్‌డి సుమంత్ పాల్గొన్నారు. వివిపాలెం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పొనుగోటి మౌనిక, జడ్పీటిసి ఇంటూరి భారతి, ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్, వైసిపి నాయకులు హాజరయ్యారు. పోలినేనిపాలెంలో సర్పంచ్ అనుమోలు అమరేశ్వరి, ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, లింగపాలెం, చుండి, అయ్యవారిపల్లె, పోలినేనిచెరువు సచివాలయాల్లో సర్పంచులు పారాబత్తిన కొండమ్మ, ఇరపని సతీష్, డేగా వెంకటేశ్వర్లు, యాళ్ళ సుబ్బరాజ్యం, వివిపాలెం టిడిపి కార్యాలయంలో మాదాల లక్ష్మీనరశింహం తదితరులు అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని విఆర్‌సి సెంటర్‌లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఆటో యూనియన్ జిల్లా కమిటీ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అపోలో సెంటర్ సిపిఎం శాఖ నాయకులు కట్టా సతీష్, కె.పెంచలయ్య, బి.సుధాకర్, నాగరాజు, మోహన్‌రావు, జయరాజ్, ఎస్‌కె నజీర్, డి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–కందుకూరు : స్థానిక వైసిపి కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–ఉలవపాడు : సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి, సిపిఎం, వామపక్షాలు ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 30వ తేది వరకు బిజెపిని సాగనంపుదాం– దేశాన్ని కాపాడుకుందాం ప్రచార భేరి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రచార భేరిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడారు. సిపిఎం మండల కార్యదర్శి జీవీబీ కుమార్, మండల నాయకులు ఎస్‌డి గౌస్ భాషా, ఎస్‌డి జహీర్, సిఐటియు నాయకులు నెల్లూరు శ్రీను, కంచర్ల శ్రీను, ఎస్.డి. ఖాదర్ బాషా, నిరంజన్ నాథ్, వృకాసం చిరుతోటి సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉలవపాడు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉలవపాడులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. గ్రామ టిడిపి అధ్యక్షులు అంచుబోగు వాసు, చింతల సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇంటూరి ఆధ్వర్యంలో : ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజక వర్గ టిడిపి ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, తర్వాత పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, రెబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్రోణాదుల అనురాధ, అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.మాధవరెడ్డి, దామా లక్ష్మీ నారాయణ, కేశినేని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గుడ్లూరు గుడ్లూరు అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఏర్పాటు చేసిన 132వ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దళిత సంఘాల నాయకులు గంగోలు మాల్యాద్రి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.

తోటపల్లిగూడూరు: దళితుల సూరీడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఉపాధ్యాయులు ఎంబేటి రంగయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇస్కపాలెం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా రంగయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి శేషమ్మ, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, మన్నెం చిరంజీవి గౌడ్, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, వైసీపీ నాయకులు ఎంబేటి సంధ్యా రాణి, ఉప సర్పంచ్ పల్లం లత, తాని తిరుపతి, ఎంబేటి లక్ష్మణ, ఆంధ్ర మౌర్య, తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు : దేశ ప్రజల మనసుల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులుగా ఉంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం పొదలకూరులోని అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ప్రజాశక్తి – లింగసముద్రం : రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లో యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ముత్యాపాడు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచ్ రన్నె రాజారావు, ఉపాధ్యాయులు చిన్న కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : పంచాయతీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లి పంచాయతీలోని సచివాలయంలో గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైసిపి నాయకులు కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి కరీముల్లా, వార్డ్ మెంబర్లు కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సచివాలయంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు వార్డు మెంబర్లతో గ్రామ సమస్యలపై మాట్లాడారు. ఉపసర్పంచి పెండ్లి వెంకటేశ్వర్లు, నాయకులు గండూరి శ్రీనివాసులు, వార్డు మెంబర్లు నిర్మల్, బొంత సుధీర్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరిలో నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరి ధనుంజయ రెడ్డి శుక్రవారం జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలూరు మాల్యాద్రిరెడ్డి, కన్వీనర్ కాటం రవీంద్రా రెడ్డి, నాయకులు బి.సత్యం, ములక శ్రీనివాసులు రెడ్డి, కోడూరు కృష్ణారెడ్డి, సర్పంచ్ రాగి దివ్య, ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, వార్డు సభ్యులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్థానిక 20వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ, యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ గాబ్రియేల్, నాయకులు ప్రసాద్, నందవరం ప్రతాప్, తాటిబోయిన సురేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని శకునాలపల్లి పంచాయతీలో సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని శకునాలపల్లిలో ఆయన విస్తృత ఇంటింట ప్రచారం ముమ్మరం చేశారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని కొమరిక గ్రామంలో కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసుల రెడ్డి, మండల వైసిపి రైతు విభాగ అధ్యక్షులు గూడూరు శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపిటిసి చెన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జి.ప్రభాకర్‌రెడ్డి, బి.జనార్ధన్, ఎం.శ్రీలక్ష్మీ తదితరులున్నారు.

బాధితులకు భోజనం అందజేత

ప్రజాశక్తి-కొడవలూరు

నార్త్ రాజుపాలెం గ్రామం మారుతి రియల్ ఎస్టేట్ కాలనీలోని గిరిజనులు నివసిస్తున్న గుడిసెలు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. పది గుడిసెలు దగ్ధమవగా అక్కడ నివసిస్తున్న గిరిజనులకు శుక్రవారం మధ్యాహ్నం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు విడవ లురు దేవనందం, సిఐటియు మండల కమిటీ కార్యదర్శి తలరి నరసింహ, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు సుబయ్యు, తదిత రులు పాల్గొన్నారు. నిరశయలాకు ప్రభుత్వం తక్షణ సహాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తిరిగి మళ్ల పాకళ్లు వేసుకునేందుకు కావల్సిన సాయాన్ని అందిస్తామని సిఐటియు నాయకులు అన్నారు.

వాగ్దానాలు మరచిన సిఎం : యుటిఎఫ్

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న పొక్కిరెడ్డి బాబురెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన వాగ్దానాన్ని తుంగలో తొక్కారని యుటిఎఫ్ నాయకులు పొక్కిరెడ్డి బాబురెడ్డి, మీగడ వెంకటేశ్వర్లు విమర్శించారు. శుక్రవారం స్థానిక షాది మంజిల్ లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎడమ తిరపతయ్య అధ్యక్షతన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు అనేక వాగ్దానాలు ఇచ్చి మరిచారని ఎద్దేవా చేశారు. నాలుగు సంవత్సరాలవుతున్నా ఏ ఒక్క హామీను నిలబెట్టుకోలేక ఆర్థిక బకాయిలు పిఆర్‌సి అమలు చేయక భజన బృందంతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. త్వరలో ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. దురదృష్టమేమిటంటే ఎంఎల్‌సి అభ్యర్థి ఓడిపోవడమే అని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, రాష్ట్ర కౌన్సిలర్ కే చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కెజిబివిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రాష్ట్ర అసిస్టెంట్ బాలిక శిశుఅభివృద్ధి అధికారి (జిసిడిఒ) ఎస్.మాధురి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదిని, స్టోర్ రూములను పరిశీలించారు. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఉషారాణి, జిల్లా జిసిడిఒ టి.మమత, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఎస్ఐను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఎస్ఐ విజయ్ శ్రీనివాసును తోటల చెరువుపల్లి గ్రామానికి చెందిన వైసిపి నేతలు సర్పంచ్ పేర్నంపాటి పెద్ద మౌలాలి, ముల్లంగి శ్రీనివాసులు, దాసరి యర్ర ఓబయ్య, కొండలరావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ మేరకు మండలంలోని పలు సమస్యలపై చర్చించారు.

ఇంటర్నేషనల్ నాలెడ్జ్ డే

ప్రజాశక్తి-ఉదయగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతినిని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ నాలెడ్జ్ డే గా గుర్తించడం సంతోషదాయకమని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణాసాగర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలోని సమావేశ మందిరం – 2 కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్.కె. గాయత్రి, డాక్టర్ ఎం.కిషన్ తేజ్, డాక్టర్ వై.బాలచంద్ర కార్యాలయ సిబ్బంది శ్రీదిత్ పవన్ కళ్యాణ్, సర్ఫరాజ్ విద్యార్థులు – తారసింగ్ నాయక్, కీర్తి, పూర్ణిమ, మని వెంకటకుమార్, మారుతి ప్రసాద్, విద్యార్థి కార్యకలాపాల అధికారి డాక్టర్ టి.గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

ప్రజాశక్తి-కావలి : బలిజ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవాసంస్థ (బీస్) 8వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని ఇరుకళల పరమేశ్వరి దేవాలయం దగ్గర ఉన్నకాపు భవనంలో కావలి డివిజన్ ఎంప్లాయిస్ అభ్యుదయ సేవా సంస్థ (బీస్) అధ్యక్ష, గౌరవాధ్యక్షులైన తోట.వెంకటేశ్వర్లు, నాగిశెట్టి.శ్రీనివాసరావులను జిల్లా బీస్ కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఆహ్వాన పత్రిక ప్రారంభం

ప్రజాశక్తి-కొడవలూరు : జొన్నవాడ గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి సమేతా కామాక్షితాయి మహాకుంభాభిషేక ఆహ్వాన పత్రికను ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాజ్యసభ సభ్యులు, జిల్లా వైసిపి అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి టిటిడి ట్రస్ట్‌బోర్డు సభ్యులు ప్రశాంతి ప్రారంభించారు. 27వ తేదీ నుండి మే 3 వరకు కుంభాభిషేక నిర్వహిస్తున్నామన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వెన్నవాడ సచివాలయం పరిధిలోని పడకండ్ల, యర్రబల్లి గ్రామాల్లో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో విస్తతంగా పర్యటించిన ఎంఎల్‌ఎ ప్రజలకు ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కాలంలో ప్రతి ఇంటికి అందచేసిన సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పలువురిని వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వ్యవస్థ ప్రజలకు ఉపయోగపడేలా వారు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయం పరిధిలో ఐదు గ్రామాలు ఉన్నాయని, మూడు రోజుల పాటు పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ఎంపిపి కేతా వేణుగోపాల్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డి, వైసిపి నాయకులు వల్లభనేని రాజేంద్ర నాయుడు, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, ఎంపిడిఒ శ్రీనివాసులు, సర్పంచ్ మాముడూరి నరసింహులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొదలకూరు : రాష్ట్రంలో గ్రామాల అభివద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని సూరాయ పాళెం గ్రామంలో రెండవ రోజు శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులు జి.గోపాల్ రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు, ఎం.శేఖర్, మల్లారెడ్డి, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగానికి బిజెపి తూట్లు

- సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్



కావలిలో...



బుచ్చిలో...

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ప్రజా వ్యతిరేక నిరంకుశ మతోన్మాత బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుదాం.. అని సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ అన్నారు.



ఆత్మకూరులో...

శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఎం కార్యాలయం నుండి భారీ ర్యాలీతో బయల్దేరి మున్సిపల్ బస్టాండ్ వరకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రం అంతటా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు (సిపిఎం, సిపిఐ) రాజ్యాంగాన్ని కాపాడండి.. లౌకిక విలువలను కాపాడండి.. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి.. దానికి వత్తాసు పలికే జగన్మోహన్ రెడ్డి పరిపాలనను వ్యతిరేకించాలనే నినాదంతో 14వ తేదీ నుంచి 30వ తేదీవరకు ప్రచార భేరీ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, అవాజ్ జిల్లా నాయకులు యస్థాని, వాగాల శ్రీహరి, సాలారుద్దీన్, మహబూబ్ బాషా, తదితరులున్నారు.

ప్రజాశక్తి- డెస్క్ (బుచ్చిరెడ్డిపాలెం) : ఘనంగా అంబేద్కర్ 132వ జయంతిని సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన సదస్సులో సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ ప్రయోజనాలు చేకూర్చే విధంగా చట్టాలు తీసుకొని వస్తుందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పట్ల వీరికి చిత్తశుద్ధి లేదన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలోకి తొక్కి మతోన్మాద మనువాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కేంద్రాల్లోని మోడీ అరాచకాలను బిజెపి ప్రజా కంటక పాలన పాల నుండి దేశాన్ని విజ్ఞప్తి చేయాలని అంబేద్కర్ జయంతి నుండి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ మే 1 వరకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, బుచ్చి మండల సిపిఎం కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు, సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, మండల కార్యదర్శి గరికపాటి సురేష్, రైతు సంఘం మండల అధ్యక్షుడు పుత్తైటి మల్లికార్జున, పొతం శెట్టి శ్రీనివాసులు, షేక్ జానీ బాషా, బాలుకోటయ్య, తంబి రమణయ్య, విస్సా మునిస్వామి, కనుపర్తి ఆనంద్ కుమార్, ప్రవీణ్, సుబ్బారావు ఆచారి, చెక్కా కిష్టయ్య, ప్రజానాట్య మండలి కన్నయ్య, కోరిక విజయమ్, తదితరులున్నారు.

ప్రజాశక్తి-కావలి : భారత రాజ్యాంగానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తూట్లు పోడుస్తుందని దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులు పెరిగి పోతున్నాయని వామపక్ష నాయకులు తెలిపారు. బహుముఖ ప్రజ్ఞశాలి, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యకాసం అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లో శుక్రవారం అంబేద్కర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ప్రచార కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. జిల్లాలోని అన్నీ గ్రామాలలో "మోడీని గద్దె దింపి, దేశాన్ని కాపాడాలని" ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు ఆరుమూరు సుబ్రమణ్యం, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, కృష్ణ మోహన్, వి.పార్వతమ్మ, నారాయణ, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.